Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 21] AMARAVATI, WEDNESDAY, 17th JULY, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 17th July, 2019.

### L. A. BILL No. 21 of 2019

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH ELECTRICITY REFORM ACT, 1998 AND THE ELECTRICITY ACT,2003 IN ITS APPLICATION TO THE STATE OF ANDHRA PRADESH.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India, as follows:-

1. (1) This Act may be called the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Act,2019. Short title and Commencement.

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

2. In the Andhra Pradesh Electricity Reform Act, 1998, in section 6, for sub-section (1), the following shall be substituted, namely: - Amendment to Section 6, A.P.Act No.30 of 1998.

"(1) Every member shall hold office for a period of five years from the date of his appointment as member or until the age of sixty-five years whichever is earlier and he shall not be eligible for re-appointment at any time after the expiry of his term of appointment:

Provided that a member shall be eligible for appointment as Chairman subject to his combined tenure in the Commission as Member and Chairman shall not exceed five years:

Provided further that the first three members shall be appointed for varying periods of three years, four years, and five years respectively so as to avoid the retirement of all the members at the same time and ensure continuity in the functioning of the Commission:

Provided also that no person shall be appointed as member after he has attained the age of sixty two years so that he has a minimum tenure of three years as member.".

Amendment to Section 89. Central Act No. 36 of 2003.

**3.** In the Electricity Act, 2003, in section 89, in sub-section (1), for the existing two provisos, the following provisos shall be substituted, in their application to the State of Andhra Pradesh, namely-

" Provided that the Chairperson or other Member in the Central Commission or the State Commission shall not be eligible for re-appointment in the same capacity as the Chairperson or a Member in that Commission in which he had earlier held office as such:

Provided further that no Chairperson or Member shall hold office as such after he has attained the age of sixty-five years.".

**BALINENI SRINIVASA REDDY,**
MINISTER FOR ENERGY , FORESTS,
ENVIRONMENT, SCIENCE & TECHNOLOGY.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Electricity Reform Act, 1998 (Act No.30 of 1998) and the Electricity Act, 2003 (Act 36 of 2003) amended by the Andhra Pradesh Electricity Laws(Andhra Pradesh Amendment)Act,2016 (Act No. 11 of 2016) to the effect that the Chairperson / Member of the State Commission shall hold office for a term of five years from the date of appointment or until the age of seventy years, whichever is earlier, besides providing for his/ her re-appointment in the same capacity and shall hold office as such, till he/she completes the term of five years including the term already held before such re-appointment.

The situations that have arisen after issue of the above amendment have been studied. It is observed that the increase of age limit to 70 years and provision for re-appointment of the Chairperson/ Member of the State Commission failed to realize the desired objectives. It is also observed that continuance in office of a Chairperson/Member for longer periods diluted efficiency besides bringing in complacency that impairs the quality, functioning and image of the Organization. Prolonged continuance proved to result in creation of vested interests.

Now, the Government have decided to restore the provisions contained in the Andhra Pradesh Electricity Reform Act, 1998 and the Electricity Act, 2003 prior to the Amendment of the Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Act, 2016 (Act No. 11 of 2016). Therefore , it is necessary to substitute the existing provisions with the pre amended provisions so as to facilitate the intended purpose.

Accordingly, the Government have decided to amend The Andhra Pradesh Electricity Reform Act, 1998 (Act No.30 of 1998) and the Electricity Act, 2003 (Act 36 of 2003), suitably.

This Bill seeks to give effect to the above decision.

**BALINENI SRINIVASA REDDY,**
MINISTER FOR ENERGY, FORESTS,
ENVIRONMENT, SCIENCE & TECHNOLOGY.

**MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION**

Clauses 1 (2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carryout the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**BALINENI SRINIVASA REDDY,**
MINISTER FOR ENERGY, FORESTS,
ENVIRONMENT, SCIENCE & TECHNOLOGY.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND THE CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Electricity Laws (Andhra Pradesh Amendment) Bill 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor to reserve the Bill for the consideration and assent of the President of India under 254(2) of the Constitution of India.

**BALINENI SRINIVASA REDDY,**
MINISTER FOR ENERGY, FORESTS,
ENVIRONMENT, SCIENCE & TECHNOLOGY.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/C).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, జూలై 17వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 21వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్కరణ చట్టము, 1998 మరియు విద్యుచ్ఛక్తి చట్టము, 2003ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపజేయుటలో ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1\. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాసనముల (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలు లోనికి వచ్చును.

6వ పరిచ్ఛేదమునకు సవరణ.

1998లో 30వ ఆంధ్రప్రదేశ్ చట్టము.

2\. ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్కరణ చట్టము, 1998లోని 6వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1)కు, బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా:-

"(1) ప్రతి సభ్యుడు ఆయన నియామకపు తేదీ నుండి అయిదు సంవత్సరముల కాలావధిపాటు లేక అరువది అయిదు సంవత్సరముల వయస్సు వచ్చునంతవరకు వీటిలో ఏది ముందు అయినచో అప్పటి వరకు పదవిని కలిగియుండును మరియు నియామకపు కాలావధి ముగిసిన తరువాత ఎప్పుడైననూ పునర్నియామకమునకు ఆయన అర్హుడు కాదు:

అయితే, సభ్యుడు, కమీషను సభ్యునిగాను మరియు ఛైర్మనుగాను రెండింటిని కలుపుకొని ఆయన పదవీకాలము అయిదు సంవత్సరముల కంటే మించకుండుటకు లోబడి ఛైర్మనుగా నియామకమునకు అర్హుడై ఉండును:

అంతేకాక, సభ్యులందరు ఒకేసారి పదవీ విరమణ చేయుటను నివారించుటకై మరియు కమీషను కృత్యములు అవిచ్ఛిన్నముగా కొనసాగుటకు వీలుగా మొట్టమొదటి ముగ్గురు సభ్యులు వరుసగా మూడు సంవత్సరములు, నాలుగు సంవత్సరములు మరియు అయిదు సంవత్సరముల పాటు భిన్న కాలావధులకు నియమింపబడవలెను:

అంతేకాక, ఇంకను సభ్యుడుగా కనీసము మూడు సంవత్సరముల కాలావధి ఉండుటకుగాను, అరువది రెండు సంవత్సరముల వయస్సు నిండిన ఏ వ్యక్తిని సభ్యునిగా నియమించరాదు.".

89వ పరిచ్ఛేదమునకు సవరణ. 2003లోని 36వ కేంద్ర చట్టము.

3. ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపచేయుటలో విద్యుచ్ఛక్తి చట్టము, 2003లోని 89వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1)లో ప్రస్తుతమున్న రెండు వినాయింపులకు బదులుగా, ఈ క్రింది వినాయింపులను ఉంచవలెను, అవేవనగా,-

"అయితే కేంద్ర కమీషను లేక రాష్ట్ర కమీషను యొక్క ఛైర్-పర్సన్ లేక ఇతర సభ్యుడు, ఆ విధముగా అంతకు ముందు పదవిలో నున్న ఆ కమీషను యొక్క ఛైర్-పర్సన్ లేక సభ్యుడిగా అదే హోదాలో పునర్నియామకమునకు అర్హుడు కాదు:

అంతేగాక, ఏ ఛైర్-పర్సన్ లేక సభ్యుడుగాని, అతను అరువది అయిదు సంవత్సరముల వయస్సు నిండిన పిమ్మట, అట్లు పదవియందు కొనసాగరాదు.".

## ఉద్దేశాలు - కారణాలు

రాష్ట్ర కమీషను ఛైర్‌పర్సన్/సభ్యుడు అదే హోదాలో అట్టి పునర్నియామకమునకు వీలుకల్పించడమే కాకుండా, నియామకపు తేదీ నుండి ఐదు సంవత్సరముల కాలావధికి లేదా డెబ్బై సంవత్సరముల వయస్సు వరకు ఏది ముందైతే అప్పటి వరకు పదవిని కలిగి ఉండవలెను మరియు అట్టి పునర్నియామకమునకు ముందు అతను/ఆమె అప్పటికే పదవిలో ఉండిన కాలావధితో సహా ఐదు సంవత్సరముల కాలావధి పూర్తి అయ్యేవరకు అతను/ఆమె ఆ విధంగా పదవిని కలిగి ఉండవలెనను ప్రభావం మేరకు ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్కరణ చట్టము, 1998 (1998లో 30వ చట్టము)ను మరియు విద్యుచ్ఛక్తి చట్టము, 2003 (2003లో 36వ చట్టము)ను ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాసనముల (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2016 (2016లో 11వ చట్టము) ద్వారా సవరించడం జరిగింది.

పై సవరణ చట్టమును జారీ చేసిన తరువాత ఉత్పన్నమైన పరిస్థితులను అధ్యయనం చేయడమైనది. రాష్ట్ర కమీషను ఛైర్‌పర్సన్/సభ్యుని వయో పరిమితిని 70 సంవత్సరాలకు పెంచడం మరియు పునర్నియామకమునకు వీలుకల్పించడం అనేవి వాంఛించిన ఉద్దేశాలను నెరవేర్చుటలో విఫలమైనట్లుగా గమనించడమైనది. ఛైర్‌పర్సన్/సభ్యుడు దీర్ఘకాలం పాటు పదవిలో కొనసాగడం వలన సామర్థ్యం తగ్గిపోవడమే కాకుండా అసంతృప్తిని కలిగించింది. ఇది నాణ్యత, పనితీరు మరియు సంస్థ ప్రతిష్టకు హాని కలిగించింది. దీర్ఘకాలం కొనసాగడం వలన స్వప్రయోజనాలకు దారి తీసినట్లు రుజువయింది.

ఇప్పుడు ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాసనముల (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2016 (2016లో 11వ చట్టము)నకు ముందు ఉన్నట్టి ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్కరణ చట్టము, 1998 మరియు విద్యుచ్ఛక్తి చట్టము, 2003లోని నిబంధనలను పునరుద్ధరించాలని నిర్ణయించింది. అందుచేత, ఉద్దేశించిన ప్రయోజనానికి వీలు కల్పించడానికిగాను ప్రస్తుతమున్న నిబంధనలకు బదులుగా ముందు సవరించబడిన నిబంధనలను ఉంచడం అవసరమయింది.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్కరణ చట్టము, 1998 (1998లో 30వ చట్టము) మరియు విద్యుచ్ఛక్తి చట్టము, 2003 (2003లో 36వ చట్టము)ను తగిన విధంగా సవరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పై నిర్ణయాన్ని అమలుచేయడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తుంది.

బాలినేని శ్రీనివాసరెడ్డి,
విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర మరియు
సాంకేతిక శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణము గురించి వివరణ

బిల్లులోని ఖండములు 1(2)లో నిర్దిష్టపరచిన విషయాలకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు సంబంధించి అధిసూచన జారీ చేయుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

అట్లు జారీ చేయబడిన అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయములకై ఉద్దేశింపబడినవి. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున వుంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై వుంటాయి.

కనుక ప్రదత్త శాసన నిర్మాణమునకు సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

బాలినేని శ్రీనివాసరెడ్డి,
విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర మరియు
సాంకేతిక శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి శాసనముల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2019ని రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, గవర్నరు భారత సంవిధానములోని 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి కొరకు ప్రత్యేకించవలెను.

**బాలినేని శ్రీనివాసరెడ్డి,**
విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర మరియు
సాంకేతిక శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఐ/సి).

----- x -----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.